క్లుప్తంగా

యువత సన్మార్గంలో నడవాలి



దాచేపల్లి: యువత సన్మార్గంలో నడవాలని పాస్టర్ గనుపల్లి శ్యాం ప్రసన్నకుమార్ అన్నారు. మండలంలోని కేసానుపల్లి, దాచేపల్లి దక్షిణగడ్డ లూథరన్ చర్చిల్లో యువజనుల ఆదివారం ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. యవ్వనప్రాయంలో యువత నడకని సరిచేసుకోవాలని, చెడుమార్గాల్లో కాకుండా మంచి మార్గంలో నడిస్తే జీవితంలో ఉన్నతమైన స్థానాల్లో ఉండవచ్చునన్నారు. చెడు మార్గాల ఆకర్షణకు బానిసలు కాకుండా ఉండాలని, దైవచింతన ద్వారా మంచి మార్గంలో నడవవచ్చునని ఆయన చెప్పారు. యువజనుల ఆదివారం ఆరాధనల్లో యువతీ, యువకులు గీతాలను ఆలపించారు. క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతకి బహుమతులు అందజేశారు. పాస్టర్ జయపాల్, మాచర్లకి చెందిన యాక్సమస్ జాను, సీబీటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎం.జాస్మిన్ దైవసందేశం అందించారు.

నేడు నగర పంచాయతీ సమావేశం

దాచేపల్లి: నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ జి.వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత వహిస్తారని చెప్పారు. కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఏఈఎల్‌సీ చర్చి ప్యారిస్ సంఘ కాపరిగా రెవ. మార్టిన్



మాచర్ల: మాచర్ల లూథరన్ ఏఈఎల్‌సీ చర్చి సంఘ కాపరి పాస్టర్ చాట్ల విజయ్య రాజు స్థానంలో రెవ. వై. మార్టిన్‌ను ప్యారిస్ పాస్టర్‌గా నియమిస్తూ మాజీ జస్టిస్ కురియన్ జోసఫ్ అడ్మినిస్ట్రేటర్ పీ ఎస్ జోసఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం బాధ్యతలు స్వీకరించిన వై.మార్టిన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి తనకు సంఘ పెద్దలు, అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన పాస్టర్‌కు సంఘ పెద్దలు డి.అబ్రహం లింకన్, అల్లి యాకోబు, వి.డేవిడ్ విల్సన్, ఎం.సాంబయ్య, కటికల సురేష్, శేఖర్‌బాబు, ఎక్సమస్ జాన్, జి.పుల్లయ్య, పి.బాబు ఆయనను అభినందించారు.

గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్



పిడుగురాళ్ల: గర్భాశయ క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు సూచించారు. మండలంలోని జానపాడులో సచివాలయం వద్ద గర్భాశయ క్యాన్సర్ రాకుండా వంద మందికి వ్యాక్సిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, డాక్టర్ ఉన్నం కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసుల నమోదు

సత్తెనపల్లి: భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా కుటుంబ కలహాల నేపథ్యంలో ఇరువర్గాలపై కౌంటర్ కేసులు పట్టణ పీఎస్‌లో నమోదయ్యాయి. పట్టణంలోని 22వ వార్డు నాగన్నకుంటకు చెందిన సయ్యద్ ఇలియాజ్, సయ్యద్ ఫాతిమాకు 2012లో వివాహమైంది. ఇలియాజ్ హోటల్‌లో పనిచేస్తుండగా ఫాతిమా క్రోసూరు పీహెచ్‌సీలో పని చేస్తుంటుంది. వీరికి ఒక కుమార్తె. వాక తరచూ గొడవలు పడుతుండటతో ఈ ఏడాది జనవరిలో 498 కేసు నమోదైంది. అయినా వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో ఫాతిమా తన తల్లి అయిన సయ్యద్ షంషూన్‌ను వైద్యశాలకు తీసుకెళుతుండగా ఒక్కసారిగా ఇలియాజ్ కత్తితో దాడి చేశాడని, ఈ క్రమంలో తన చేయి పూర్తిగా తెగి 15 కుట్లు పడ్డాయని, అలాగే ఫాతిమా కూడా గాయాలయ్యాయని, సయ్యద్ షంషూన్ ఫిర్యాదు చేశారు. ఇలియాజ్‌తోపాటు మరో నలుగురిపై కేసు నమోదైంది. అలాగే 10.30 గంటల సమయంలో తాను ఇంటికి వెళుతుండగా సయ్యద్ షంషూన్‌తో పాటు మరో పది మంది మహిళలు తన కళ్లో కారం కొట్టి కర్రలు, రాడ్లతో పాటు దాడి చేశారని ఇలియాజ్ పోలీసులకు తెలిపాడు. కత్తితో దాడికి యత్నించగా తాను నెట్టివేయడంతో వారికే తగిలిందని, తనకు తల, వీపు, ఎడమ కాలుకు గాయాలయ్యాయని సయ్యద్ ఇలియాజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సయ్యద్ షంషూన్ తోటు మరో 10 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరువర్గాలకు చెందిన 16 మందిపై పట్టణ ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేశారు.

డిజిటల్ బుక్ ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పీఆర్కే
- డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ



డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు పీఆర్కే

మాచర్ల: వైఎస్సార్ సీపీ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో డిజిటల్ బుక్ తీసుకొచ్చిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) తెలిపారు. వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం వివిధ అనుబంధాల సంఘాల నాయకులతో కలసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యంత దారుణంగా పాలన చేస్తుందని విమర్శించారు. అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రతులకు గురిచేస్తోందని ఆరోపించారు. చట్టాన్ని చుట్టం చేసుకొని పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ అన్నీ స్థాయిలో కేసులు పెడుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే పల్నాడు జిల్లాలోని మాచర్ల, గురజాల నియోజక వర్గాలలో పూర్తి స్థాయిలో ఎక్కడికక్కడ దాడులు చేయటం, బాధితులపైనే అక్రమ కేసులు నమోదు చేయటం అలవాటుగా మారిందన్నారు. అధికార పార్టీల నాయకులు వైఎస్సార్ సీపీ నేతలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు. అందులో భాగంగానే చివరికి నా పై, నా తమ్ముడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిపై అక్రమంగా హత్య కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఆ కేసులో శనివారం 10గంటలకు విచారణ ఎదుర్కోవటం జరిగిందన్నారు. పలు చోట్ల దాడులు చేస్తున్నారు. మాచర్ల నియోజక వర్గంలో 550 కుటుంబాలు గ్రామాలలో లేకుండా చేశారని చెప్పారు. ఊళ్లలో భయపెట్టి వలస వెళ్లే విధంగా చేస్తున్నారన్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. వీటినే ఎదుర్కునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తూ అందులో భాగంగా డిజిటల్ బుక్‌ను పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవిష్కరించారని చెప్పారు.

అన్యాయాన్ని నమోదు చేయాలి..

పల్నాడు జిల్లాలో ప్రతి ఒక్క అక్రమ కేసుకు సంబంధించిన, ఇబ్బందులకు గురైన కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా అండదండలందిస్తానని, ఎక్కడా ఇబ్బందులకు గురికావద్దన్నారు. డిజిటల్ బుక్‌ను వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలన్నారు. ఎవరికైనా నమోదు చేయటం రాకపోతే తమ కార్యాలయంలో నమోదు చేయాలని సూచించారు. అక్రమ కేసులకు సంబంధించి ఎవరు పెట్టినా, పెట్టించిన వారి పై , పెట్టిన వారి పై అందుకు నమోదు చేసిన వారిపై రాబోయే రోజుల్లో ఈ డిజిటల్ బుక్ ద్వారా న్యాయం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ సీపీదేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి అబ్దుల్ జలీల్, పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పెద్దబ్బాయ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి మాచర్ల సుందర రావు, అల్లయ్య, బొంగురు, జిల్లా యువజన నాయకులు నవులూరి చెన్నారెడ్డి, డీఎస్ఆర్, కౌన్సిలర్లు మందా సంతోష్, పోతురెడ్డి కోటిరెడ్డి, వేల్పుల గురవయ్య, మహిళా విభాగం నాయకురాలు బూదాల మరియమ్మ, నాయకులు కంభంపాటి విజయ్, కంభంపాటి ఉదయ్, అబ్దుల్ సత్తార్, దారి వేముల కిరణ్ కుమార్, యేరువ కాశయ్య, అల్లి జీవన్, కారంపూడి చిన్ని, చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి, మాచర్ల పవన్, కంభంపాటి భాస్కర్ పాల్గొన్నారు.

పలువురికి పీఆర్కే పరామర్శ

రెంటచింతల: అనారోగ్యంతో బాధపడుతున్న పశర్లపాడు గ్రామానికి చెందిన పాశం చిన కోటిరెడ్డిని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. జెట్టిపాలెం గ్రామానికి చెందిన కొమెర లక్షమ్మ పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. జెట్టిపాలెం గ్రామంలో పేర్ల శివరామ్ కుటుంబాన్ని, జగడం శివకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేల్పుల పాపయ్య ఇంట్లో జరిగిన శుభకార్యంలో పీఆర్కే పాల్గొని చిన్నారి ఇందును ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు నవులూరి చెన్నారెడ్డి, పాలువాయి గేటు సర్పంచి గొలమారి నాగలక్ష్మి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు మేకపోతుల శివారెడ్డి, శీలం అంజయ్య, గొట్టం భాస్కర్‌రెడ్డి, వడితే బుడసైదా, దావులూరి రమేష్, దేవళ్ల ప్రసాద్, ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, గాలి లక్ష్మారెడ్డి, పేర్ల ముత్తయ్య, పులి కోటిరెడ్డి, కుందురు వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మాచర్ల: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ డి.వేణుబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ అధ్యక్షత వహిస్తారని చెప్పారు. సమావేశానికి తప్పనిసరిగా కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

కోతుల బెడదతో ఇక్కట్లు



విజయపురిసౌత్‌లోని వీధుల్లో తిరుగుతున్న కోతులు

విజయపురిసౌత్: కోతుల బెడదతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. కోతుల దాడిలో తరుచూ గ్రామంలోని వృద్ధులు, పిల్లలు గాయపడుతున్నారు. ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కోతులు ఎక్కడ దాడి చేస్తాయోనని గ్రామస్తులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కోతుల బెడదను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పిడుగురాళ్ల... వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అలంకరణ



పిడుగురాళ్లలో మహిషాసురమర్దినిగా వాసవీ అమ్మవారు



పిడుగురాళ్ల... మహా చండీ అలంకరణలో కనక దుర్గమ్మ



పిడుగురాళ్ల బ్రహ్మంగారి దేవాలయంలో కాత్యాయనిగా అమ్మవారు

చండీ దేవిగా రేణుక అమ్మవారు



పిడుగురాళ్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుంకుమ పూజలు



నారాయణపురంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మాచవరం: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మండలంలోని చెన్నాయపాలెంలో రేణుక అమ్మవారు చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ జానపాటి సీతారామ శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. మాచవరం వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ధనలక్ష్మి గానూ, శివాలయంలో వన దుర్గాదేవి గానూ అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అమ్మవారికి పూజలు

దాచేపల్లి: దేవీశరన్నవరాత్రులలోభాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రెడ్ల బజార్‌లో అమ్మవారిని సరస్వతిదేవీగా అలంకరణ చేసి పూజలు చేశారు. నారాయణపురంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. బతకమ్మకు పూజలు చేసి గీతాలు ఆలపించారు.

మహా చండీ దేవి అలంకారంలో భ్రమరాంభికాదేవి

రెంటచింతల: దసరా శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అమ్మవారి ఆలయాలలో వివిధ అలంకారంలలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. సత్రశాల గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో భ్రమరాంభికాదేవి అమ్మవారు మహా చండీ దేవి అలంకారంలో, త్రిశక్తిపీఠంగా విరాజిల్లుతున్న పాలువాయి జంక్షన్‌లోని కనక దుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో కనకదుర్గ అమ్మవారు కాత్యాయనీదేవిగా, స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7.30 గంటల నుంచి ఆలయాల ఆవరణలలో నిర్వహించిన బతకమ్మ వేడుకలలో పెద్ద సంఖ్యలో మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొనగా లక్కీడీప్ తీసి విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని కనక దుర్గమ్మ, వాసవీ, గంగమ్మ తల్లి పలు దేవాయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను అందజేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమ పూజలు నిర్వహించారు.



చెన్నాయపాలెంలో చండీదేవిగా అమ్మవారి అలంకరణ



దాచేపల్లిలోని రెడ్లబజార్‌లో సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు



సత్రశాలలో మహా చండీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన భ్రమరాంభికాదేవి అమ్మవారు



పాలువాయి జంక్షన్‌లో కాత్యాయనీదేవి అలంకారంలో భక్తులకు దర్శమిచ్చిన కనకదుర్గ అమ్మవారు



పిడుగురాళ్ల... ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మీ అమ్మవారు



పిడుగురాళ్ల... గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



పిడుగురాళ్ల.. మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం వద్ద కుంకుమ పూజల్లో మహిళలు

గుర్రం జాషువాకు ఘన నివాళి



కేక్ కట్ చేస్తున్న నాయకులు



గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నారాయణపురంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గురజాల: గురజాల పట్టణంలో నవయుగ కవి చక్రవర్తి కోకిల గుర్రం జాషువా జయంతి ఆదివారం నిర్వహించారు. స్థానిక వీఎస్ఏఎల్ క్లబ్‌లో డొక్కా మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన చేసిన సేవలను ఒక సారి గుర్తి చేశారు. కార్యక్రమంలో గనిపల్లి శ్యాం సుందర్, చిట్టిమాల ప్రసాద్, కె. అన్నారావు, ప్రసాద్, విశ్రాంత తహశీల్దార్ సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ఉన్న గుర్రం జాషువా విగ్రహం వద్ద జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకుల ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చల్లగుండ్ల స్వామి, మందా ప్రేమ్‌రాజ్, కాలే మాణిక్యరావు, మందా జాషువా, మందా మోహన్, జంగాల బాబు, మాచర్ల వెంకటేష్, ఏసుపోగు శ్రీను, మురికిపూడి ప్రసన్న, కత్తి చిన్న, తాళ్లూరి సునీల్, మందా అబ్రహం, మందా ఆనంద్, చింతపల్లి విజయ్, ముక్కరాల వెంకట్రావు, అంజి పాల్గొన్నారు.

జాషువా ఆశయాలను సాధించాలి

దాచేపల్లి: కవి గుర్రం జాషువా ఆశయాలు సాధించాలని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. గుర్రం జాషువా జయంతి ఆదివారం నిర్వహించారు. నారాయణపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద ఉన్న జాషువా విగ్రహానికి నివాళులర్పించిన తరువాత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కందుల జాను మాట్లాడుతూ.. తన కవితల ద్వారా బలహీనవర్గాలను మేలుకొలిపిన మహనీయుడు జాషువా అని కొనియాడారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, వైస్ చైర్మన్లు కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌భాషా, అధికార ప్రతినిధి షేక్ జాకీర్‌హుస్సేన్, నాయకులు ముశ్యం వెంకటేశ్వర్లు, ఉప్పుతల యల్లయ్య, కొలా జంపాలరెడ్డి, బైరపొగు కోటేశ్వరరావు, గరిణే పుల్లారావు, డాడీ, బొల్లంపల్లి మరియన్న, తమ్మిశెట్టి రామకృష్ణ, చాట్ల డేవిడ్, బత్తుల బయ్యన్న, పాపా, జయదేవ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు



బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

మాచర్ల రూరల్: దసరా పండుగకు దూర ప్రాంతాలలో ఉన్న కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు, కళాశాలలకు సెలవులు ఇవ్వటంతో బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడింది. సకాలంలో బస్సులు లేకపోవటంతో ప్రయాణికులు వేచిచూస్తున్నారు. తెల్లవారుజాము నుంచే గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, మార్కాపురం, నరసరావుపేటతో పాటు వివిధ గ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులు బస్టాండ్‌కు చేరుకున్నారు. సరిపడా బస్సులు లేకపోవటంతో వచ్చిన బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఎక్కి కూర్చోవటంతో సీట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తగిన వసతులను కల్పించటం లేదు. పండుగ రద్దీని పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించటం లేదు. మహిళల ఉచిత ప్రయాణంతో ఆర్టీసీకి తగినంత ఆదాయం లేకపోవటమే కాకుండా నష్టాలు వస్తుండటంతో ప్రత్యేక బస్సులపై కూటమి ప్రభుత్వం చర్య తీసుకోకపోవటం పై ప్రయాణికులు ప్రభుత్వ తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పాలిథిన్‌తో పర్యావరణానికి హాని

సత్తెనపల్లి: పాలిథిన్ సంచులు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అమరావతి సేవా సమితి అధ్యక్షుడు గొల్లపల్లి వీరాంజనేయులు అన్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ ఆవరణలో ఉపాధ్యాయుడు గుండ్లపల్లి కృష్ణ ఆర్థిక సాయంతో అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా నారసంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ చాలా మంది మార్కెట్‌కి వెళ్లినప్పుడు పాలిథిన్ సంచులను వాడటం ఒక అలవాటుగా మారి పోయిందన్నారు. అవి భూమిలో కుళ్లడానికి వందేళ్లకు పైగా పడుతుందని తెలిసినా ఇంకా నిర్లక్ష్యంగానే ఉన్నారన్నారు. పాలిథిన్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచులను వాడాలని సూచించారు. నార సంచులు వినియోగిస్తే పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా దేశ సంప్రదాయాలను కొనసాగించగలుగుతామన్నారు.

•సంచుల పంపిణీ

సత్తెనపల్లి: మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రారంభించిన వాసవీ సేవా సమితి 30 వసంతాల వేడుకల్లో భాగంగా రోశయ్య 92వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వాసవి సేవా సమితి జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో 5 వేల నార సంచులు ఆదివారం పంపిణీ చేశారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

అమరావతి: అమరారామంలో శ్రీషిర్డీ సాయి-పర్తిసాయి కపోతేశ్వర ధ్యానమందిరంలో సాయినాథుడి జయంతిని ఆదివారం నిర్వహించారు. బాబాకు సుప్రభాత సేవ, నగర సంకీర్తన, హారతి ఇచ్చారు. కలశాలతో పవిత్ర కృష్ణానదీ జలాలను ఊరేగింపుగా మందిరానికి తెచ్చి సాయిబాబాను అభిషేకించారు. భగవాన్ సత్య సాయి సేవా సమితి అధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆరుగంటలకు గ్రామోత్సవం, ఊయల సేవ జరిగాయి.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

సత్తెనపల్లి: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనందకుమార్ ఆదివారం తెలిపారు.
సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించి ఆమోదిస్తారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు హాజరు కావాలని కోరారు.